# ప్రాజెక్టు వర్క్

**అంశం :-** భారత దేశంలో హనుమంతుని దేవాలయాలు

**చేయించినది :-** శ్రీమతి బి. శివమ్మ
తెలుగు అధ్యాపకురాలు

**చేసిన వారు :-**

M. Suresh, I B.com (CA)
G. Hari priya, I mpcs
T. Thanusha, I BZC
N. Sasikala, I B.com (CA)
D. V. Sivamma, I mpcs

2018 - 2019

భారతదేశంలో ఆంజనేయస్వామి ఆలయం లేని గ్రామం ఉండదు. రామాయణంలో భక్తాగ్రగణ్యి హనుమంతుని ఆరాధనకు మనం ఇచ్చే ప్రాధాన్యత అంతేటిది. మన రాష్ట్రంలో సమర్థరామదాసు ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించేందుకు 11 ప్రముఖ ఆంజనేయ క్షేత్రాలను నిర్మించారు. అలాగే భారతదేశమంతటా పర్యటించి అనేక చోట్ల హనుమదాలయాలు నిర్మించారు. మచిలీపట్నం వద్ద ఆయన నిర్మింపచేసిన శ్రీ లక్ష్య హనుమదాలయం ప్రసిద్ధి చెందినది. ప్రతి ఏటా హనుమజ్జయంతి ఉత్సవాలు వాడవాడల నిర్వహిస్తారు. దక్షిణ భారతదేశంలోని ప్రముఖ హనుమదాలయాల గురించి నా పరిశోధన అంశము.

రామాయణంలో కిష్కింధ కాండలో ఆంజనేయ స్వామి పాత్ర ప్రవేశం జరుగుతుంది. ఆనాటి కిష్కింధే నేటి హంపిక్షేత్రం అని పరిశోధకులు నిర్ధారించారు. ఇది తుంగభద్రా నదీతీరానా కొండలలో వెలసిన, విజయనగర సామ్రాజ్య రాజధానిగా పేరు పొందింది. ఈ ప్రాంతంలో చాలా ప్రాచీన దేవాలయాలున్నాయి,

**ఋష్యమూక పర్వతం:-**

ఇది హంపి వద్ద నుంది. హోస్పేటకు ఇది దగ్గరలో ఉంది. హంపి విరూపాక్ష ఆలయానికి దగ్గరలో కొంచెం దూరంలో వెడితే ఇది కనిపిస్తుంది. సుగ్రీవుడు నివసించిన పర్వతం ఇదే ఇక్కడే హనుమంతుడు రాముణ్ణి కలుస్తాడు. ఇక్కడ తుంగభద్రా నది

విగ్రహాన్ని ఉంచి పూజలు చేస్తారు. దీని వెనుక మారుతి మందిరం ఉంది. ఇక్కడే హరి హరేశ్వర. దత్తాత్రేయ. నాగోబా, మందిరాలున్నాయి,

ఔంధా నాగనాథ్ :-

ద్వాదశ జ్యోతిర్లింగాలలో నాగేశ్వర లింగం ఇది. దానికి సమీపం లో శ్రీ హనుమాన్ స్థానం ఉంది. ఇక్కడ ఆంజనేయ ఆలయం ప్రశస్తి పొందింది.

**భద్రాచలం :-**

మన రాష్ట్రంలో గోదావరి తీరాన ఉన్న భద్రాద్రి రాముని ఆలయ సమీపంలోనే ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఈ మూర్తి ప్రతిష్ఠను సమర్థ రామదాసు చేసినట్లుగా చెబుతారు.

శ్రీ కూర్మ క్షేత్రం

మన రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో వున్న ఈ క్షేత్రంలో సాలగ్రామ రూపంలో కూర్మావతారమూర్తి ఆరాధన జరుగుతుంది. కూర్మ విమానం అని పేరు పొందిన ఈ క్షేత్రాన్ని ఆది శంకరులు, రామానుజాచార్యులు. మధ్వాచార్యులు దర్శించి అర్చన చేసినట్లు ప్రతీతి. ఈ క్షేత్రానికి నాలుగు వైపుల ఎనిమిది తీర్థాలున్నాయి, మూడవ తీర్థమైన శ్రీ చక్ర తీర్థంలో హనుమాన్ మందిరం ఉంది. ఈ హనుమాన్ రక్షితమైన శ్రీ కూర్మ క్షేత్రం గురించి పద్మ పురాణం లో పేర్కొన్నారు.

**ఖుల్తాబాద్ :-**

ఔరంగాబాద్ దగ్గరలోని ప్రఖ్యాత చారిత్రక ప్రదేశం,

ఇక్కడ విశాలమైన రాతి ప్రదేశంలో భద్ర మారుతి ఆలయం ఉంది. ఇక్కడ జాగ్రత్తగా చూస్తే తప్ప స్వామివారి దర్శనం కాదు. రాతిపై వెలసిన స్వామిరూపం సింధూర తిలక మై ఆకు చెట్టు వలె వుంటుంది. అందుకే అవయవాలు బాగా కనపడుతాయి. కాని ముఖం బాగా కనపడదు. ఇది స్వయం భూమూర్తి అని. ధనుషాకారంలో ప్రవహిస్తూ ఉంటుంది. అందుకే దీనిని చక్రతీర్థం అంటారు. ఈ తీర్థానికి దగ్గరలోనే కొండ పై రామాలయం ఉంది. ఇక్కడ రామ లక్ష్మణ హనుమంతుని విగ్రహాలు ఉంటాయి. అంటే ఇది ప్రశస్తమైన హనుమదాలయం.

**కిష్కింధ :-**

విఠల స్వామి ఆలయానికి కొంత దూరంలో స్ఫటిక శిలామయమైన ఆనెగొంది గ్రామం ఉంది. అదే ప్రాచీన కిష్కింధ అని పిల్వబడింది. ఇక్కడే సుగ్రీవుడి కోరిక మేరకు రాముడు ఏడు తాటి చెట్లను ఒకే బాణంతో కొట్టినట్లు చెబుతారు. అక్కడ నుంచి తుంగభద్రకు ఆవలి ఒడ్డున తార, అంగద, సుగ్రీవ పేరుగల పర్వత శిఖరాలు ఉన్నాయి. ఇక్కడికి పశ్చిమాన సభా ఉంది. అక్కడే మారుతి మందిరం వుంది. ఇది ప్రశస్తమైనది.

**మాల్య వంతం :-**

విరూపాక్ష ఆలయానికి నాలుగు మైళ్ళ దూరంలో ఈశాన్యంగా మాల్య వంత పర్వతం వుంది. దీనిలో కొంత భాగం పేరు ప్రవర్షణ గిరి ఇక్కడ స్ఫటిక శిలా ఆలయం వుంది. ఇక్కడే ఆంజనేయుడు శ్రీరామునకు సీతామాతను చూసిన వార్తను చెప్పినట్లు

ప్రతీతి. ఈ విధంగా ఈ మారుతి ఆలయం పుణ్యక్షేత్ర
మయ్యింది.

వాయి :-

ఇది కృష్ణా తీరాన వుంది. కృష్ణానదీ తీరం వెంట వీరబాఘాట్, మోన ఘాట్ అనే క్షేత్రాలున్నాయి. వీరబా ఘాట్ వద్ద దక్షిణ ముఖ నీలాలయం. మారుతీ మందిరం వుంది, మోన్ ఘాట్ వద్ద మండపంలో సింహాసనం ఉంటుంది. ఉత్సవ సమయంలో దానిపై కృష్ణానదీ మాత స్వామిని ఎక్కితే అన్ని మనోకామాలు నెరవేరతాయని భక్తుల విశ్వాసం. ఇక్కడికి దగ్గరలోనే శ్రీసువాల హనుమాన్ ఆలయం ఉంది. ఇక్కడ పూర్వాభిముఖుడై కూర్చుని ఉన్న ఆంజనేయుని విగ్రహం ఉంది. ఇది భవ్యమూర్తి ఇక్కడ పూజానంతరం భక్తులకు సుహాం ప్రసాదంగా ఇస్తారు.

ఉడిపి :-

మధ్వ సంప్రదాయంలో హనుమదుపాసనకు విశేష ప్రాశస్త్యం వుంది. ఇక్కడ మధ్వాచార్యులు కృష్ణ మందిరాన్ని నిర్మించి అక్కడే హనుమంతుని మూర్తి ప్రతిష్ఠించారు. నేటికి ఉడిపిలో ప్రథమంగా హనుమంతుని పూజ తర్వాత ఉడిపి కృష్ణునికి పూజ జరుగుతుంది.

మనూరు :-

ఇక్కడ భీమా నది ఒడ్డున శ్రీకృష్ణ ద్వైపాయనుడు ఆంజనేయ మందిరం స్థాపించాడు, ఈ నదిని చంద్ర భాగానది,

దక్షిణ సముద్ర తీరానికి చేరారని జనశ్రుతి. అది ప్రఖ్యాతిగాం,

## సుచీంద్రం :-

ఈ క్షేత్రం కన్యాకుమారికి దగ్గరలో వుంది. ఇక్కడ ఒక విశాల ప్రాంగణంలో బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు విడివిడి ఆలయాలున్నాయి, ఇక్కడే శ్రీ హనుమంతుని భవ్యమూర్తి వుంది, సింహాసనంతో కలిపి 20 అడుగుల ఎత్తైన విగ్రహం వుంది, ఇంతటి విశాలము, భవ్యము, అయిన విగ్రహం మరెక్కడాను లేదు. అశోకవనంలో సీతా మహాదేవికి కనక భూధరాకారంలో ప్రత్యక్షమైన హనుమన్మూర్తికి ఈ ఆలయం విగ్రహం ప్రతికృతిగా భాసిస్తూవుంటుంది. ఈ క్షేత్రం నుంచే బాల హనుమానుడు సూర్య భగవానుడి దగ్గర విద్యాభ్యాసం చేసినట్లు ప్రతీతి.

భారత మహా ద్వీపకల్పానికి దక్షిణ తీర కొన కన్యాకుమారి క్షేత్రం ఇక్కడ కన్యాకుమారి ఆలయం వుంది, ఈ ఆలయంలోని ప్రాకారం దగ్గర ఈశాన్య దిశగల ఒక స్తంభంపై సంజీవని పర్వత ధ్యాంమైన హనుమంతుని చిన్న విగ్రహం ఉంది. ఆలయంలోని వెళ్ళే ముందు భక్తులందరూ ఈ స్వామికి నమస్కరించి వెడతారు, ప్రతి మంగళవారం పూర్ణిమ తిథి నాడు. ఈ స్వామికి వెన్న పూల విస్తరు ఇది ఇక్కడ ప్రత్యేక ఆరాధన,

# ప్రాజెక్టు వర్క్

అంశం :- "సాంఘిక విప్లవ కారుడు వేమన"

చేయించినది :- శ్రీమతి బి. శివమ్మ
తెలుగు అధ్యాపకురాలు

చేసిన వారు :-

K. గురు శివ కుమార్, I BA (TM)
T. ధ్రలత, I B.Sc - MPCS
N- సతీశ్ కుమార్, I BZC
G. బాల క్రిష్ణ, I B.com (Gen)
V- జమున, I B.com (CA)
R- సాగర్, I BA (TM)

2019-2020

అసమానతలు చోటు చేసుకున్న వేమన కాలం నాటి సమాజంలో అవిద్య, అజ్ఞానం, దగా, దోపిడీ, స్వార్థం, దుర్భర దారిద్ర్యం, కులం, మతం, అంటరానితనం, అంధ విశ్వాసాలు, అనాచారాలు సంఘాన్ని అనేక రకాలుగా ప్రవరించి ఉన్నాయి. వేమన తన కాలం నాటి సామాజిక వ్యవస్థలోగల దుర్గుణాలను రూపుమాపి నూతన సామాజిక వ్యవస్థను నిర్మించాలని తపన చెందిన వాడు. అసమానతలతో కూడిన సామాజిక పరిస్థితులను చక్కదిద్ది సంఘాన్ని సక్రమ మార్గంలో నడిపించడానికి తన కవితా ఖడ్గాన్ని ఉపయోగించినాడు. ఇంకా నాటి సమాజంలో కుహనా, స్వాములు, దొంగ భక్తులు కుయుక్తులతో సమాజాన్ని నిట్టనిలువునా దోచుకుంటున్న గుట్టును బయటపెట్టి సాంఘికంగా బడుగు వర్గాల సముద్ధరణకు కంకణము కట్టుకొన్న వీరయోధుడు. వేమన వర్ణాశ్రమ ధర్మాన్ని, సామాజిక భూమిక నుండి త్రుంచి వేయాలని, సమాజాన్ని జాగృతం చేసి సమాజ నిర్మాణం కొరకు బాటు వేయాలని. అట్టి నిర్మల, నిష్కల్మష హృదయుడైన వేమన చరిత్రను బూతును అంటుగట్టి యోగి అని, భోగి అని, వివిధములతో సంచరించినాడని, చరిత్రకు అర్థం తెలియని అనాటి పండితులు మత ఛాందస వాదులు, అయిన నిర్మలమైన చరిత్రను

మరుగున పరచజూచినారు. కాని మసి బట్టలతో సూర్యుణ్ణి
దాగదన్నట్లు వేమన చరిత్ర దాచేస్తే దాగలేదు.
చరిత్ర అడుగున పడి కనిపించింది. మూఢ విశ్వాసాలను
అంతమొందించ ప్రయత్నించిన సంస్కరణా శీలి వేమన.
సంప్రదాయపు ఉరికి సంకెళ్లను తెగనరికి భావదాస్యములో
మగ్గుచున్న జనావళికి భావ వికాసమును కూర్చిన వాడు
మన వేమన. సాంఘిక అన్యాయాన్ని ఎదిరించినవాడు.
దేవుళ్ళ పేరుతో జరిగే దోపిడిని కర్మసిద్ధాంతాన్ని, అనాచా
రాలను ప్రశ్నించినవాడు. మానసిక వికాసాన్ని కోరుతూ, సంఘ
ప్రగతిని కాంక్షిస్తూ నూతన జీవన విధానాన్ని కోరుతూ
తన సాహిత్య ఉద్యమాన్ని నడిపించినవాడు. కుల ధర్మం,
మతధర్మం, మానవతను నాశనం చేసి మానవత్వాన్ని చంపు
తున్న సంఘ దురాచారాలను నిలదీసి ప్రశ్నించాడు వేమన
ఇతని శాస్త్రీయ దృక్పథం, కర్మకాండ నిరసన, అంధ విశ్వా
సాలపై దాడి వారు బుద్ధులను చైతన్యవంతులను చేశాయి.
తెలుగు సాహిత్యంలో వేమన స్థానము అజరామరమైనది.
ఆనాటి కవులు పాలకుల మతాలకు, కులాలకు, ఆచారా-
లకు, సంప్రదాయాలకు లొంగిపోతూ తమ కవితా సంపత్తి
ని వాటి పునాదికి ధారపోస్తున్న రాజభూషణులు చేసే కవుల
ను నిరసించి ప్రజా సమస్యలకు పరిష్కారము చూపిన కవి
వేమన. కుల తత్వాన్ని నిరసించి, కుల ధర్మాన్ని దుయ్య
బట్టి కులం పునాదులను కదిలించే పూనుకున్న విప్లవ
కవి శేఖరుడు వేమన. మానవ ధర్మానికి మానవత్వమునకు

మానవుల మనోవికాసానికి తన కవితా సంపత్తిని ధారపోసిన కవి వరుడు వేమన. తేట తెలుగులో ఆట వెలది పద్యము లను కూర్చి తెలుగు సాహిత్య నందనోద్యానవన వనమున [illegible] మల్లెలు (పూలు) పూయించిన మధుర కవి మన వేమన.

ఈనాటికి ఈ పరిస్థితులు గ్రామాలలో కనిపిస్తాయి. అవినీతి రాజకీయ నాయకులు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి జనం డబ్బును కొల్లగొట్టి పోగుచేసుకుంటున్నారు. శ్రమ జీవుల కష్టార్జితాన్ని నిలువుగా దోచుకుంటున్నారు. తాగుబోతు లు అవినీతి రాజకీయ నాయకుల అండదండలతో సామాన్య జనాన్ని భయపెట్టి పీడిస్తున్నారు. బడా వ్యాపారులు సరుకులు దాచి, వాటిని ఎక్కువ రేట్లకు పెంచి అమ్ముకుంటున్నారు. అవినీతి పరులైన ఉద్యోగస్తుల జీతాన్ని లంచాల పేర పీడిస్తున్నారు. యువకులు ధనాశచే (దు) అబలలను వరకట్నం పేరుతో అగ్నికి ఆహుతి చేయుచున్నారు. ఇంకా జేబు దొంగలు, వ్యభిచార గృహాలు నడిపేవారు. మోసకారి బాబాలు, అయ్యలు రకరకాలుగా జనాన్ని దోచి సంఘ విద్రోహానికి పాల్పడుతున్నారు.

ఈ అలాగా జనాన్ని సంఘము నుండి అంటరాని వారుగా వెలివేయబడాలి. కాని ఈ నాటికి ఇది జరుగుట లేదు. వేమన కాలం నాటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు ఏ మాత్రం తీసిపోలేదు. అందుకే నేడు దోషులకు సంఘ బహిష్కార శిక్ష జరగాలన్నారు.

" రాతి బొమ్మకేల రంగైన వలువలు
గుళ్ళు గోపురములు కుంభములును
కూడు గుడ్డ తాను కోరునా దేవుడు
విశ్వదాభి రామ వినుర వేమ!

ఆనాటి బ్రహ్మణ పురోహిత వర్గము రాజుల అండదండలతో గుండు శిలలను శిల్పములుగా మలచి ప్రజల డబ్బుతో గుళ్ళు గోపురాలు నిర్మించి, రాతి బొమ్మలను రంగురంగుల వస్త్రాలు కట్టించి రాసులకు రాసులు నైవేద్యాలు పెట్టించి శిలలను పూజిస్తుండేవారు. కూడు, గుడ్డకు నోచుకోని అనేక మంది శ్రమ జీవుల కష్టార్జితాన్ని దేవతల పేరుతో గుళ్ళు గోపురాల పేరుతో దోచుకునేవారు.

ఇది గ్రహించిన వేమన ఆదేవుడు కూడు, గుడ్డలు కావాలని కోరినాడా వ్యర్థపు ఆలోచనలు మాని దీనుల, దైన్యమును వారి కష్ట జీవితాలను గురించి ఆలోచించమన్నారు.

" ఉపవసించినంత ఊరబందిగ బుట్టు
ఉపసియై చరిత్రను వహించు
శిలకు మ్రొక్కి నగునె జీవము గల బొమ్మ
విశ్వదాభి రామ! వినుర వేమ!

ఉపవాసము నుండి కొందరు శరీరానికి శుష్కింప చేయడం
ఉండగ మారి అని దాని వల్ల ఫలితము లేదని తెలిసి
అయిన వాడు దరిద్రము అనుభవిస్తాడని అట్టివారు
సోమరిపోతులని నిందించినాడు. జీవము గల నరుడు నిర్జీ-
వమైన శిలకు దాస్యం చేయడం తగదన్నాడు.

"బోరడోసి జడలు ఊ బస్మింపు పూతలు
కక్షపాలలు పది లక్షలైన
మోత చేటా గాని మోక్షంబు లేదయా
విశ్వదాభి రామ! వినుర వేమ!"

జడలు గట్టినట్లు వెంట్రుకలు పెంచి శరీరం నిండ బూడిద
పూసుకొని చంకలో జోలె వేసుకొని భిక్షమెత్తినంత మాత్రాన
లాభము లేదని సోమరితనమును విడి కర్తవ్యమును
ఆలోచించవలెనన్నాడు వేమన. వెంట్రుకలు పెంచడం, బూడిద
రాసుకోవడం, జోలె వేసుకోవడం పైపై మెరుగులే తప్ప
సంఘహితమునకు ప్రయోజనకారి కావని చెప్పాడు. శ్రమించి
ఫలితానికి మానవులకు ముక్తి అని చాటారు.

శ్రీ.వి. "భూమిలోన బుట్టు భూసారమెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల(ను)
శ్రమములోన బుట్టు సర్వము తానౌను
విశ్వదాభి రామ వినురవేమ!"

సారవంతమైన నేలలోని చక్కని పంటలు పండుతాయి. మన ఆలోచనలన్నీ చైతన్యవంతమైన శరీరములోనే (అంటే మెదడు లోనే) పుడుతాయని ~~ఈ~~ ప్రపంచ వ్యాప్తంగా శ్రమలోనే ఉన్నదని మానవుని జీవనము శ్రమ ద్వారానే సుఖవంత మవుతుందని శ్రేష్ఠ జీవన సౌందర్యాన్ని గాంచగలుగుతాడని వేమన.

~~ఈ~~ దేశంలోని సామాజిక వ్యవస్థ కులం పునాదుల మీద నిలబడి ఉందని చెబుతూ ~~ఈ~~ కుల వ్యవస్థను నిర్మూలించకుండా సామాజిక వ్యవస్థను మార్చలేమని నిర్ధారణకు వచ్చిన వేమన కుల కట్టు బాట్లను పారదోలటానికి చిత్త శుద్ధి కలిగిన ఆచరణ కావాలని ఆశించి ఈ క్రింది పద్యము చెప్పినాడు.

"ఉర్వి వారికెల్ల నొక్క కంచము పెట్టి
పొత్తు గలిపి కులము పొలియ జేసి
తలను చేయిబెట్టి తగనమ్మ జెప్పరా
విశ్వదాభిరామ వినురవేమ!"

వేమన కులం నాటికి కుల వ్యవస్థ కట్టుబాట్లు బలంగా ఆచరణలో ఉండేవి. ఇప్పటికీ కొందరు సంస్కర్తలు కులాలు మానవ కల్పితాలని వాటి భగవంతులు సృష్టించలేదని కులాలు జనాలను చీలదీసి వర్గమునకు అనుకూల పరిస్థితులు కల్పిస్తుందని నాటి మానవుని విభజించటం మానవత్వమునకు విరుద్ధమని ప్రచారం చేస్తుండేవారు. కొందరు పైకి కులాలు పాటించరాదని తెలుపుతూ ఆచరణలో కులాలను పాటిస్తుండేవారు. అందుకనే వేమన ఊరి వారికందరికీ సమపంక్తి భోజనాలు పెట్టి పొత్తు కలిపి చిత్తశుద్ధిగా కులాన్ని పొగొట్టి కులం పాటించటం మానుకోవాలని అన్నాడు. కుల కట్టుబాట్లను పాటించకుండా నిర్భయము చేయమన్నాడు.

"మాల మాల గాదు మహిమీద నెవ్వడు
మాట విరుగువాడు మాలగాక
వాని మాలయనగ వాడేల పెనుమాల
విశ్వదాభిరామ వినురవేమ!

పుట్టుకతో కులాన్ని అంటగట్టిన విధానం కొందరు స్వార్థపరుల సృష్టి. కులం కన్న గుణం మిన్న. పుట్టుకతో కులాన్ని అంటగట్టి ద్వేషబేధాలను అంటరాని వారుగా దూరం చేయుట తగదు. మానవుడెప్పుడూ పుట్టుకతో దుర్మార్గుడు కాడు. సమాజంలో పెరిగిన తరువాతనే వ్యక్తి చెడ్డవాడుగానో మంచివాడుగానో మారుతాడు. కాబట్టి భూమి మీద పుట్టినవారు

మాత్రమేనా అంటరాని వాడు కాదు, మాట తప్పినవాడు అంటరాని వాడు సమాజ ద్రోహానికి పాల్పడిన వాడు అంటరానివాడు అట్టివానిని సంఘానికి దూరంగా ఉంచాలని అన్నారు. నేటి సమాజంలో నిజంగా సమాజ ద్రోహానికి పాల్పడిన వారిని సంఘములో పెద్దవారిగా కీర్తిస్తున్నారు. అదే పుట్టుకతో కులాన్ని అంటగట్టి ఈ నాటికి గ్రామాలకు బయటన ఊరికి దూరంగా ఉంచుతున్నారు. వారిని అంటరాని వారిగా పరిగణిస్తున్నారు.

"శిలలు దేవతలని స్థిరముగా స్థాపించి
మంటి పాలయ్యేన మనుజులెల్లా
మంటిలోని రాళ్ళ మదిలోన దెలియరు
విశ్వదాభిరామ వినురవేమ!

రాళ్లను దేవతలుగా భావించి తమ శక్తిని విశ్వసించక, మంచి చెడులను విడచి కారణమని భావ దాస్యమున బ్రతుకు మనుజులెల్ల చివరికి మట్టిలో కలసిపోతారు. మట్టిలో నుండి రాళ్ళ తయారవుతాయని తెలుసుకోరు అన్నాడు.

"ఆలి రంకు చెప్పి అంభాల యజ్ఞములు
తల్లిరంకు చెప్పి తల్లి తద్దినములు
దాని తెరువు కర్మకాండ కల్పితమాయె
విశ్వదాభిరామ వినురవేమ!"

పూర్వము యజ్ఞయాగాదులలో ఆలిని రంకు చేయించేవారు. చచ్చిన వారికి దినకర్మల పేరిట తద్దినాలు పెట్టేవారు. తద్దినాలు పెట్టి ముందు పూర్వీ పాత పద్ధతి తల్లి రంకును తెలిపే మంత్రాలు వల్లించి; జనులను కర్మకాండల పేరిట మూఢులుగా చేసి తమ పబ్బం గడుపుకొనేవారు అని వేమన వాపోయాడు.

# తెలుగు ప్రాజెక్ట్ వర్క్

చేయించిన అధ్యాపకురాలు :-

జి. శివమ్మ

# కడప జిల్లా - దేవాలయాలు

## 2020 - 2021

చేసిన విద్యార్థులు :-

1. D. praveen Kumar, BZC (EM)
2. P. mahamad Rafi, BZC (EM)
3. P. vanitha, BZC (EM)
4. P. Sneha Latha, BZC (EM)
5. M. Siva Sankar, BZC (EM)

# దేవుని కడప

వికీపీడియా నుండి

ఇక్కడ ఉన్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాలయం మూలంగా ఈ ప్రాంతానికి **దేవుని కడప** అని పేరు వచ్చింది. తిరుమల క్షేత్రానికి దేవుని కడప గడప అంటారు. ఇక్కడి వేంకటేశ్వర స్వామిని కృపాచార్యులు ప్రతిష్ఠించారని ప్రతీతి. అందు వలన ఈ పట్టణానికి కృపాపురమని పేరు వచ్చింది. కృపాపురమే కడపగా మారిందంటారు. క్రీ.శ. 2వ శతాబ్దంలో టాలెమీ అనే విదేశీ యాత్రికుడు కడపను దర్శించాడు. ఈ ఊరిని కరిపె. కరిగె అంటారని రాశాడు. కరిపె అనే మాటే చివరికి కడపగా మారి ఉండవచ్చు.

ఏడుకొండల వేంకశ్వరునికి ప్రతిబింబంలా కనిపించే స్వామి దేవుని కడపలో వెలసిన శ్రీలక్ష్మీప్రసన్న వేంకటేశ్వరుడు. ఈ గుడిలో ఒక మందిరంలో వేంకటేశ్వరుడు, ఆయనకు ఎడమ వైపు మందిరంలో శ్రీ మహాలక్ష్మి ఉన్నారు. మాఘ శుద్ధ పాడ్యమి నుండి సప్తమి (రథసప్తమి) వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. సప్తమి రోజు రథోత్సవం జరుగుతుంది. ఆనాడు వేలాది మంది భక్తులు పాల్గొంటారు.

విజయనగర రాజులు, నంద్యాల రాజులు, మట్లి రాజులు ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. మడిమాన్యాలు, బంగారు సొమ్ములు ఈ స్వామికి సమర్పించారు. తాళ్ళపాక అన్నమాచార్యులు ఈ స్వామి మీద 12 కీర్తనలు చెప్పాడు. ఈ గుడిలో విష్వక్సేన మందిరం, నాగుల విగ్రహాలు, ఆండాళ్ మందిరం, శమీ వృక్షం, ఆళ్వార్ల సన్నిధి, కళ్యాణ మంటపం, ఆలయం వెలుపల పుష్కరిణి చూడదగినవి. ఇక్కడ ఇటీవల నిర్మించిన అద్దాల మందిరం ఒక ప్రత్యేక ఆకర్షణ.

గర్భగుడి వెనుకవైపు ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహముంది. ఈ ఆంజనేయస్వామి ఈ క్షేత్రపాలకుడు. ఈ ఆలయ ప్రాంగణంలో ఉండే వినాయక విగ్రహానికి నిలువు నామాలుండడం విశేషం. దేవుని కడపలో ఇంకా సోమేశ్వరాలయం, దుర్గాలయం, ఆంజనేయ మందిరం ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించిన కళ్యాణ మంటపముంది.

- క్షేత్ర ప్రాశస్త్యం

దేవుని కడప క్షేత్రం తిరుమలకు తొలిగడపగా ప్రసిద్ధిగాంచింది. దక్షిణ ప్రాంత యాత్రికులు కాశీ వెళ్ళడానికి ఉత్తర భారతదేశ యాత్రికులు రామేశ్వరం వెళ్ళడానికి తిరుమల వేంకటేశ్వరుని వద్దకు కాలిబాటన వెళ్ళేవారికి కడపే ప్రధాన మార్గం. ఈ కారణంగా మూడుచోట్లకు వెళ్ళే భక్తులు ఖచ్చితంగా ఇక్కడ మొదటిగా

శ్రీ లక్ష్మీప్రసన్న వేంకటేశ్వరుణ్ణి, సోమేశ్వర స్వామిని దర్శించుకుని అనంతరం మూడు క్షేత్రాలకు వెళ్ళేవారు. ఇందువల్లనే మూడు క్షేత్రాల తొలి గడపగా దేవుని కడప ప్రసిద్ధి చెందింది.

తిరుమలవరాహ క్షేత్రం కాగా ఇది హనుమ క్షేత్రం. అందుకు చిహ్నంగా ఇక్కడ స్వామి వెనుక భాగాన నిలువెత్తు విగ్రహరూపంలో ఆంజనేయ స్వామి నెలకొని ఉన్నాడు. ఆలయ ప్రాంగణంలో ఆండాళమ్మ, విష్వక్సేన, పద్మావతి అమ్మవారు, శంఖ చక్ర ధ్వజ గరుడ ఆళ్వారు, హన్మత్ పెరుమాళ్ళు, నృత్య గణపతి తదితర దేవీ దేవతలు కొలువై ఉన్నారు. సాధారణంగా ఎక్కడైనా వినాయకుని విగ్రహానికి అడ్డనామాలు ఉంటాయి. వాటికి భిన్నంగా ఇక్కడ నృత్య గణపతికి నిలువు నామాలుంటాయి. అలాగే కంచి తరహాలో ఇక్కడ కూడా ఆలయ మండప పైభాగంలో రాతి బల్లులు ఉండటం విశేషం. పాపనివారణ కోసం భక్తులు ఆ బల్లుల్ని తాకుతారు.

ఈ ఆలయానికున్న మరో విశిష్టత మతసామరస్యం. ఉగాదినాడు ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే ముస్లిం సోదరులు స్వామి వారిని దర్శించుకోవడం కనిపిస్తుంది. వారితో పాటు జైనులు కూడా వస్తుంటారు. రథసప్తమి రోజు జనసందోహం మధ్య స్వామి రథాన్ని కులమతాలకతీతంగా లాగడం మతసామరస్యానికి నిదర్శనం.

- ఉత్సవాలు

దేవుని కడప ఆలయ చెరువుల సముదాయాన్ని హరిహర సరోవరంగా పిలుస్తారు. హనుమ క్షేత్రం అయినందున హనుమత్ పుష్కరిణి అనికూడా అంటారు. కొలనులోని నిరయమంటపం, పడమరన తీర్థవాశి మంటపం ఉన్నాయి. పాతకడప చెరువు నుంచి నీరొచ్చే మార్గం ఉంది. పుష్కరిణిలో స్వామి తెప్పోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. ఏటా ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది మాఘ శుద్ధ పాడ్యమి నుంచి ఏడురోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. ఏడో రోజు మాఘ శుద్ధ సప్తమి (రథసప్తమి) నాడు జరిగే రథోత్సవం, కల్యాణోత్సవం, గరుడవాహన సేవలో పాల్గొనేందుకు భక్తులు వేలాదిగా తరలివస్తారు. రథోత్సవంలో భాగంగా స్వామి గ్రామంలో ఊరేగుతాడు.

"కాదనకు నామాట కడపరాయా నీకు

గాదెవోసే వలపులు కడపరాయా

కలదాననే నీకు గడపరాయా వో

కలికి శ్రీ వేకటాద్రి కడపరాయ"

| | |
|---|---|
| రాష్ట్రం | ఆంధ్ర ప్రదేశ్ |
| జిల్లా | వైఎస్ఆర్ |
| మండల కేంద్రము | నందలూరు |
| గ్రామాలు | 21 |
| ప్రభుత్వము | |
| - మండలాధ్యక్షుడు | |
| జనాభా (2001) | |
| - మొత్తం | 38,280 |
| - పురుషులు | 19,113 |
| - స్త్రీలు | 19,167 |
| అక్షరాస్యత (2001) | |
| - మొత్తం | 64.84% |
| - పురుషులు | 77.03% |
| - స్త్రీలు | 52.72% |
| పిన్ కోడ్ | {{{pincode}}} |

నందలూరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని వైఎస్ఆర్ జిల్లాకు చెందిన ఒక మండలము. కడప - తిరుపతి మార్గంలో కడప నుంచి 40 కి.మీ. దూరంలో నందలూరు చెయ్యేటికి ఎడమ గట్టున ఉంది. నందలూరులో సౌమ్యనాథ స్వామి ఆలయం విశాలమైనది. సౌమ్యనాథుని నారదముని ప్రతిష్టించాడంటారు. 11వ శతాబ్దంలో కులోత్తుంగ చోళుడు ఆలయాన్ని నిర్మించాడు. 12వ శతాబ్దంలో కాకతీయ ప్రతాపరుద్రుడు ఈ ఆలయానికి గాలిగోపురం కట్టించాడు. ఇంకా ఈ ఆలయాన్ని పాండ్యులు, విజయనగర రాజులు, పొత్తపి పాలకులు, మట్లి రాజులు అభివృద్ధి చేశారు. సౌమ్యనాథాలయం 12 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడింది. ఈ ఆలయానికి 108 స్తంభాలున్నాయి.

ఈ ఆలయ ప్రాంగణంలో యోగ నరసింహ, ఆంజనేయ స్వామి, విఘ్నేశ్వరుడు ఉన్నారు. ఆలయం గోడల మీద మత్స్య, సింహ చిహ్నాలున్నాయి. గర్భగుడి ముందు ఆలయం కప్పు పై చేప బొమ్మ ఉంది. జలప్రళయం వచ్చి నీరు చేపను తాకినప్పుడు చేప సజీవమై నీటిలో కలిసిపోతుందట. ఆలయ నిర్మాణానికి ఎర్రరాతిని ఉపయోగించారు. ఈ సౌమ్యనాథుని చొక్కనాథుడు అంటారు. ఆదికవి నన్నయ ఈ

సౌమ్యనాథుని దర్శించి సేవించాడు. నందలూరుకు 5 కి.మీ. దూరాన తాళ్ళపాక ఉంది. తాళ్ళపాక అన్నమాచార్యులు కూడా చొక్కనాథుడిని సేవించాడు.

కాకతీయ ప్రతాపరుద్రుడు మన్నూరు, హస్తవరం, నందలూరు, అడపూరు, మందరం గ్రామాలను ఈ ఆలయానికి దానంగా ఇచ్చాడు. ఆ గ్రామాల రెవెన్యూ ఇప్పటికీ ఆలయానికే అందుతోంది. నందలూరును నిరందనూరు, నిరంతనూరు, నిరంతాపురం, నెలందలూరు అని కూడా పిలిచేవారు. ఈ గ్రామం ఒకప్పుడు బౌద్ధ క్షేత్రం. నందలూరుకు సమీపంలోని ఆడపూరు దగ్గర బౌద్ధారామముండేది. ఇప్పటికీ దీనిని బైరాగి గుట్ట అని పిలుస్తారు. ఈ గుట్ట మీద సొరంగ మార్గముంది. నందలూరు దగ్గర చాలా గుహలున్నాయి. సిద్ధవటం కోటలోనుంచి నందలూరు గుహల్లోకి రహస్య మార్గముందంటారు. పురావస్తు శాఖ వారి తవ్వకాల్లో బౌద్ధ స్తూపాలు, బౌద్ధ విహారం, కొన్ని కట్టడాలు, 1600 పైగా సీసపు నాణేలు, మరికొన్ని బౌద్ధ చిహ్నాలు దొరికాయి.

## విషయ సూచిక


- 1 సౌమ్యనాథ స్వామి
- 2 ప్రముఖులు
- 3 గ్రామాలు
- 4 మూలాలు, వనరులు


## సౌమ్యనాథ స్వామి

11వ శతాబ్దంలో చోళవంశరాజులచే నిర్మించబడిన ఆలయం. సంతాన సౌమ్యనాథునిగా, వీసాల సౌమ్యనాథునిగా ప్రసిద్ధికెక్కాడు. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో 108 స్తంభాలతో చోళ కళాశిల్ప నైపుణ్యానికి ప్రతీక. 11వ శతాబ్దపు పూర్వా ర్థంలో చోళరాజులు నిర్మించి స్వామివారికి 120 ఎకరాల మాన్యం ఇచ్చినట్లు ఆలయంలోని శాసనాల్లో లిఖించబడి ఉంది. అప్పటి నుండి చోళపాండ్య కాకతీయ మట్లి మున్నగురాజులు 17వ శతాబ్దం వరకు దశలవారీగా ఆలయనిర్మాణం చేపట్టి పలు రాజుల పాలనలో శ్రీవారి ఆలయం ప్రసిద్ధికెక్కింది. 12వ శతాబ్దంలో కాకతీయ ప్రతాపరుద్రుడు ఆలయానికి గాలిగోపురం కట్టించి నందలూరు, ఆడపూరు, మందరం, మన్నూరు, హస్త వరం అయిదు గ్రామాలను సర్వమాన్యంగా ఇచ్చినట్లు శాసనాలు ఉన్నాయి. అన్నమయ్య జన్మస్థానమైన తాళ్ళపాక గ్రామం నందలూరుకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. శ్రీ సౌమ్యనాథున్ని చొక్కానాథుడని కూడా పిలుస్తారు. ఆలయ నిర్మాణానికి ఎర్ర రాయిని వినియోగించారు. ఆలయ కుడ్యాలపై వివిధ రాజుల సంకేతాలుగా మత్స్య, సింహ, అర్ధచంద్రాకారపు

విష్ణులున్నాయి. తమిళ శాసనాలు అధికంగా ఉండగా, తెలుగుశాసనాలు కొన్ని మాత్రమే. దేవస్థానంలో గోడలపైన కాకుండా నిలువు బండలపై 11వ శతాబ్దం నుండి విజయనగర పాలన వరకు ముఖ్యమైన అనేక వివరాలతో 54 శాసనాలు ఉన్నాయి.

# పుష్పగిరి (వైఎస్ఆర్ జిల్లా)

వికీపీడియా నుండి

ఈ వ్యాసం లేదా వ్యాసభాగాన్ని విస్తరించవలసి ఉంది.

వివరాలకు జాబితా లేదా ఈ వ్యాసపు చర్చా పేజీ చూడండి. విస్తరణ పూర్తయిన తర్వాత, ఈ నోటీసును తొలగించండి.

దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి కడప నుంచి 16 కి.మీ. దూరంలో ఉంది. ఆదిశంకరులు పూజించిన చంద్రమౌళీశ్వర లింగం ఇక్కడ ఉంది. ఇక్కడ విద్యారణ్యస్వామి శ్రీచక్రాన్ని ప్రతిష్టించారు. కడప నుంచి కర్నూలుకు వెళ్ళే మార్గంలో చెన్నూరు సమీపంలో ఎడమ వైపు ప్రక్క దారి చీలిపోతుంది. ఆ మార్గంలో పుష్పగిరి వస్తుంది. ఈ క్షేత్రం కొండ మీద ఉంది. క్రింద పుష్పగిరి గ్రామం ఉంది. గ్రామానికి, క్షేత్రానికి మధ్య పెన్నా నది ప్రవహిస్తుంది. శైవులకూ, వైష్ణవులకూ కూడా పుష్పగిరి ప్రముఖ పుణ్య క్షేత్రం. వైష్ణవులు దీనిని 'మధ్య అహోబిలం' అనీ, శైవులు దీనిని 'మధ్య కైలాసం' అనీ అంటారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇదొక్కటే శంకరాచార్య మఠం.

## విషయ సూచిక


- 1 పేరు వృత్తాంతం
- 2 హరిహరాదుల క్షేత్రం
- 3 బ్రహ్మోత్సవాలు
- 4 బ్రహ్మోత్సవ కార్యక్రమాలు
- 5 పుష్పగిరి చేరుటకు మార్గాలు
- 6 బయటి లింకులు
- 7 మూలాలు, వనరులు


## పేరు వృత్తాంతం

ఈ ప్రాంతంలో కాంపల్లె అనే గ్రామం ఉండేది. గరుత్మంతుడు ఇంద్రుని అమృతభాండాన్ని తీసుకుని వస్తున్నాడు. ఇంద్రుడు అడ్డగించాడు. ఇరువురికీ పోరాటం జరిగింది. ఆ సమయంలో అమృతభాండం నుంచి కొన్ని చుక్కలు కాంపల్లె సమీపంలోని కోనేటిలో పడ్డాయి. నాటి నుంచి ఆ కోనేటిలో మునిగే వారికి యౌవనం

లభించేది. అమరత్వమూ సిద్ధించేది. దేవతలు భయపడి శివుణ్ణి ఆశ్రయించారు. శివుడు వాయుదేవుణ్ణి ఆజ్ఞాపించాడు. వాయువు కైలాస పర్వతం నుంచి ఒక ముక్క ను తెచ్చి ఆ కోనేటిలో వేశాడు. అది కోనేటిలో పుష్పం వలె తేలింది. అదే పుష్పగిరి అయింది.

పుష్పగిరి సమీపంలో పాపఘ్ని, కుముద్వతి, వల్కల, మాండవి నదులు పెన్నలో కలుస్తాయి. అందుకే పుష్పగిరిని **పంచనదీక్షేత్ర**మంటారు.

పుష్పగిరి శిల్పకళాసంపదకు పేరు. ఆలయం బయటి గోడలపైన ఉండే శిల్పాలు చూడముచ్చటగా ఉంటాయి. అక్కడ ఏనుగుల వరసలు, గుఱ్ఱాల మీద వీరుల విన్యాసాలు రమ్యంగా ఉన్నాయి. భారత రామాయణాల్లోని ముఖ్య ఘట్టాలు చిత్రీకరించబడ్డాయి. కిరాతార్జున గాథ చిత్రించబడింది. నటరాజ నృత్యం చూసి తీరాలి. ఇక్కడి శిల్పాలలో సౌందర్యం తొణికిసలాడుతూ ఉంటుంది.

## హరిహరాదుల క్షేత్రం

శివ స్వరూపుడైన వైద్యనాదేశ్వరుడు, విష్ణు స్వరూపుడైన చెన్నకేశవస్వామి నిలయమైన పుష్పగిరి హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అద్భుత శిల్ప సౌందర్యంతో అపురూప కట్టడాలతో ఈ క్షేత్రం అలరారుతోంది. పరీక్షిత్తు వంశాన్ని నిర్వీర్యం చెయడానికి జనమేజయుడు చేసిన సర్పయాగ పాప పరిహారార్ధం శుక మహర్షి ఆదేశం పై పుష్పగిరి కొండ పై ఈ ఆలయమును నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. చోళులు, పల్లవులు, కృష్ణదేవరాయలు ఆ తర్వాతి కాలంలో ఆలయాన్ని అభివృద్ధి చేశారని చరిత్ర ద్వారా తెలుస్తుంది.

కొండ మీద ఒకే ఆవరణంలో చెన్నకేశవాలయం, సంతాన మల్లేశ్వరాలయం ఉన్నాయి. ఈ ఆవరణంలోనే ఉమా మహేశ్వర, రాజ్యలక్ష్మి, రుద్రపాద, యోగాంజనేయ, సాక్షిమల్లేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. పుష్పగిరిలోనే పాపవినాశేశ్వరుడు, డుంటి వినాయకుడు, పుష్పనాథేశ్వరుడు, కమలసంభవేశ్వరుడు, దుర్గాంబ ఆలయాలున్నాయి. రుద్ర పాదము, విష్ణు పాదము ఈ కొండ మీదనే ఉన్నాయి. .

పుష్పగిరిలో కింద వైద్యనాదేశ్వర, త్రికుటేశ్వర, భీమలింగేశ్వర, కామక్షి అమ్మవారి ఆలయాలున్నాయి. వైద్య నాథేశ్వరుడు, భీమేశ్వరుడు, త్రికూటేశ్వరుడు ఇక్కడ నెలకొని ఉన్నారు. వైద్య నాథేశ్వరాలయంలో శ్రీ కామాక్షి మందిరం ఉంది. వరదలు వచ్చినప్పుడు పెన్న దాటి ఆవలి వైపుకు వెళ్ళలేరు. అప్పుడు ఈవలి వైపు అభినవ చెన్నకేశవ స్వామికి పూజలు జరుగుతాయి పాతాళ గణపతిని దర్శించుకొని పూజలు

చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. జగద్గురువు ఆదిశంకరాచార్యులు స్వహస్తాలతో ప్రతిష్టించిన శ్రీ చక్రాన్ని దర్శించుకోవడం భక్తులు భాగ్యంగా భావిస్తారు.

పుష్పగిరి శిల్పకళాసంపదకు పేరు. ఆలయం బయటి గోడలపైన ఉండే శిల్పాలు చూడముచ్చటగా ఉంటాయి. అక్కడ ఏనుగుల వరసలు, గుర్రాల మీద వీరుల విన్యాసాలు రమ్యంగా ఉన్నాయి. భారత రామాయణాల్లోని ముఖ్య ఘట్టాలు చిత్రీకరించబడ్డాయి. కిరాతార్జున గాథ చిత్రించబడింది. నటరాజ నృత్యం చూసి తీరాలి. ఇక్కడి శిల్పాలలో సౌందర్యం తొణికిసలాడుతూ ఉంటుంది.

## బ్రహ్మోత్సవాలు

పవిత్ర పినాకిని నదీ తీరంలో వెలసి దక్షిణ కాశిగా పేరొందిన పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరిలో ఏప్రిల్ 15 నుండి బ్రహ్మోత్సవాలు జరుగును. శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి, శ్రీ వైద్యనాదేశ్వరస్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు 24 వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి.

## బ్రహ్మోత్సవ కార్యక్రమాలు

శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామికి ఈ ఏప్రిల్ 15 న విష్వక్సేన పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 21 న కళ్యాణోత్సవం, 22 న రథోత్సవం, 23 న అశ్వవాహన సేవ, 24 న చక్రస్నానం, పూర్ణాహుతి, పుష్పయాగం నిర్వహిస్తారు.

శ్రీ వైద్యనాదేశ్వరస్వామికి ఏప్రిల్ 15 న మృత్స్యంగ్రహణం, అఖండ దీపారాధన, 21 న కళ్యాణోత్సవం, 22 న రథోత్సవం, 23 న నిత్యహోమం, 24 న చక్రస్నానం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో మూడు రోజు ల పాటు తిరునాళ్ల జరుగుతుంది.

## పుష్పగిరి చేరుటకు మార్గాలు

పుష్పగిరి చెరుకోడానికి మూడు మార్గాలున్నాయి.

1. కడప నుండి చెన్నూరు మార్గంలో ఉప్పరపల్లి మీదుగా కొండకు చేరుకోవచ్చు.

2. ఖాజీపేట నుంచి వయా చింతలపత్తూరు మీదుగా భక్తులు వచ్చేందుకు వీలుగా వాహనాలు ఎక్కువగా తిరుగుతాయి.
3. జాతీయరహదారి పై తాడిపత్రి నుంచి వల్లూరు వయా ఆదినిమ్మాయపల్లె మీదుగా వెళ్ళొచ్చు.

# అమీన్ పీర్ దర్గా, కడప

- అవలోకనం
- ఆకర్షణలు
- వారాంతపు విహారాలు
- అధికంగా

## తప్పక చూడండి

కడప నగరంలో ఉన్న సూఫీ మందిరం అమీన్ పీర్ దర్గా. అన్ని మతాల ప్రజలచే సందర్శింపబడే ఈ మందిరం అత్యంత ప్రఖ్యాతి చెందినది. సామాజిక సామరస్యానికి ప్రతీక అయిన ఈ మందిరం అన్ని రోజుల్లో తెరిచే ఉంటుంది. పర్యాటకులు అలాగే స్థానికులు ఈ మందిరానికి విచ్చేస్తూ ఉంటారు. గురు, శుక్ర వారాల్లో అన్ని మతాల ప్రజలు పీరుల్లా హుస్సైని మరియు అరుఫుల్ల హుస్సైని అనే ఇద్దరి సాధువుల యొక్క దీవెనలు అందుకునేందుకు ఈ దర్గాకి విచ్చేస్తారు. ఈ మందిరంలో ఈ సాధువుల యొక్క సమాధులు ఉన్నాయి. ఇక్కడ ప్రార్థించడం ద్వారా  కోరికలు తీరతాయని ప్రజల నమ్మకం.

ఈ ఇద్దరు సాధువుల వారసులు కూడా ఈ మందిరంలో పనిచేస్తున్నారు. వేరే సిబ్బంది నుండి వీరిని గుర్తించేందుకు సులువుగా కాషాయ దుస్తులు వీరు ధరిస్తారు. కాషాయ రంగు టోపీ ల నే ఈ ఇద్దరు సాధువుల యొక్క భక్తులు ధరిస్తారు. ప్రవక్త మహమ్మద్ యొక్క వారసుడు పీరుల్లహ్ హుస్సేన్ అని ఎక్కువ మంది నమ్మకం. భారత దేశం లో ని అన్ని సూఫీ సాధువుల దర్గాలని సందర్శించే ఇతను అజ్మీరు విన్నపం వల్ల కడప లో స్థిరపడ్డారు.

- మండలాధ్యక్షుడు

జనాభా (2001)

| | |
|---|---|
| - మొత్తం | 29,790 |
| - పురుషులు | 15,026 |
| - స్త్రీలు | 14,764 |

అక్షరాస్యత (2001)

| | |
|---|---|
| - మొత్తం | 65.13% |
| - పురుషులు | 78.67% |
| - స్త్రీలు | 51.38% |
| పిన్ కోడ్ | {{{pincode}}} |

ఒంటిమిట్ట, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని వైఎస్ఆర్ జిల్లాకు చెందిన ఒక మండలము. కడప నుంచి రాజంపేటకు వెళ్ళే మార్గంలో 20 కి.మీ. దూరంలో ఒంటిమిట్ట ఉంది. ఈ క్షేత్రము ఏకశిలానగరము అని ప్రసిద్ధి చెందినది. ఇక్కడ ఉన్న కోదండ రామాలయంలోని విగ్రహాన్ని జాంబవంతుడు ప్రతిష్టించాడు. ఒకే శిలలో శ్రీరామున్ని సీతను లక్ష్మణుని ఇక్కడ చూడవచ్చు. ఈ దేవాలయంలో శ్రీరామ తీర్థము ఉంది సీత కోరికపై శ్రీ రాముడు రామ బాణంతో పాతాళ గంగను పైకి తెచ్చాడని స్థల పురాణంలో వివరించబడినది. గోపురనిర్మాణము చోళ శిల్ప సాంప్రదాయంలో అత్యద్భుతముగా ఉంటుంది. ఫ్రెంచి యాత్రికుడు టావెర్నియర్ 16వ శతాబ్దంలో ఈ రామాలయాన్ని దర్శించి "భారతదేశంలోని పెద్ద గోపురాలలో ఈ రామాలయ గోపురం ఒకటి" అని కీర్తించాడు.

ఒక మిట్ట పైన ఈ రామాలయం నిర్మించబడింది. అందుకని ఒంటిమిట్ట అని ఈ రామాలయానికి, గ్రామానికి పేరు వచ్చింది. ఒంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు ఇక్కడ రాముణ్ణి కొలిచి తమ వృత్తిని మానుకుని నిజాయితీ గా బ్రతికారని, వారి పేరు మీదుగానే ఒంటిమిట్ట అని పేరు వచ్చిందని ఇంకొక కథనం కూడ ఉంది.[1] మిట్టను సంస్కృతంలో శైలమంటారు. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతన తాను ఏకశైలపురి వాసినని చెప్పుకున్నాడు. అంతే గాక తన భాగవతాన్ని ఈ కోదండ రామునికి అంకితం గావించాడు. దాన్ని బట్టి, భాగవతంలో ఈ ప్రాంతానికి చెందిన వాడుక మాటలు కొన్ని ఉండడాన్ని బట్టి ఆయన కొంతకాలం ఇక్కడ నివసించాడని భావిస్తున్నారు. ఈ ఆలయంలో సీతారామలక్ష్మణులు ఒకే రాతిలో చిత్రించబడ్డారు. కాబట్టి ఏకశిలానగరమనీ పేరు వచ్చింది. హనుమంతుడు లేని రామాలయం భారత దేశంలో ఇదొక్కటే.

## విషయ సూచిక


- 1 స్థల పురాణం
- 2 ఆకర్షణలు
- 3 మండలంలోని పంచాయితీలు
- 4 మూలాలు, వనరులు


## స్థల పురాణం

రామ లక్ష్మణులు చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు, విశ్వామిత్రుడు వారిని తమ యాగరక్షణకు తీసుకున్నాడని తెలిసిందే. కానీ సీతారామ కల్యాణం జరిగాక కూడా, అలాంటి సందర్భమే ఒకటి ఏర్పడింది. అప్పుడు మృకండు మహర్షి, శృంగి మహర్షి రాముని ప్రార్థించడంతో దుష్టశిక్షణ కోసం, ఆ స్వామి సీతా లక్ష్మణ సమేతుడై అంబుల పొది, పిడిబాకు, కోదండం, పట్టుకుని ఈ ప్రాంతానికి వచ్చి యాగ రక్షణ చేశాడని పురాణం చెబుతుంది. అందుకు ప్రతిగా ఆ మహర్షులు సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఏకశిలగా చెక్కించారనీ, తరువాత జాంబవంతుడు ఈ విగ్రహాలను ప్రాణప్రతిష్ట చేశారనీ ఇక్కడ ప్రజల విశ్వాసం.[1]

## ఆకర్షణలు

ఈ కోదండ రామాలయానికి మూడు గోపురద్వారాలున్నాయి. విశాలమైన ఆవరణముంది. ఆలయ ముఖద్వారం ఎత్తు సుమారు 160 అడుగులు. 32 శిలాస్తంభాలతో రంగమంటపం నిర్మించబడింది. గోపురాలు చోళ పద్ధతిలో నిర్మించబడినాయి. రంగమంటపం విజయనగర శిల్పాలను పోలి ఉంది. పొత్తపి చోళులు, విజయనగర రాజులు, మట్లి రాజులు ఈ ఆలయాన్ని మూడు దశలుగా నిర్మించారు. ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు (1863 - 1936) ఈ రామాలయాన్ని పునరుద్ధరించాడు. స్వామికి ఆభరణాలను చేయించడంతో బాటు రామసేవా కుటీరాన్ని నిర్మించాడు. ఈయన టెంకాయ చిప్ప చేతపట్టి భిక్షాటన చేసి వచ్చిన సొమ్ముతో సుమారు పది లక్షల రూపాయల విలువైన ఆభరణాలను చేయించగలిగాడు [1]. పోతన, అయ్యలరాజు రామభద్రుడు, ఉప్పుగుండూరు వేంకట కవి, వర కవి మరెందరో ఈ స్వామికి కవితార్చన చేశారు. వావిలికొలను సుబ్బారావు వాల్మీకి రామాయణాన్ని తెలుగులో రచించి దానికి మందరం అను పేర వ్యాఖ్యానం కూడా వ్రాశాడు. గుడికి ఎదురుగా సంజీవరాయ దేవాలయం ఉంది. ఈ దేవాలయం ప్రక్కగా రథశాల - రథం ఉన్నాయి.

చోళ, విజయనగర వాస్తు శైలులు కనిపించే ఈ ఆలయ స్థంభాలపైన రామాయణ భాగవత కథలను చూడవచ్చు. చరిత్ర మధ్యయుగాల్లో మన దేశాన్ని దర్శించిన ఫ్రెంచి యాత్రికుడు ట్రావెర్నియర్ తాను చూసిన గొప్ప ఆలయాల్లో ఇది ఒకటిగా అభివర్ణించాడు. ప్రౌఢ దేవరాయల ఆస్థానంలోని అయ్యల తిప్పరాజు ఈ ప్రాంతవాసి. ఈయన స్వామిపైన "శ్రీ రఘువీర శతకాన్ని" రచించాడు. ఇతని మనవడే అష్ట దిగ్గజాల్లో ఒకడైన అయ్యలరాజు రామభద్రుడు. ఇక తెలుగు వారు అమితంగా ఇష్టపడే మందార మకరందం లాంటి సహజ, సరళ కవి బమ్మెర పోతన, జన్మస్థలాన్ని గురించి ఎన్నో రకాలైన వివాదాలున్నప్పటికీ, ఆయన రచించిన భాగవతాన్ని అంకిత మిచ్చింది మాత్రం కోదండరాముడికే. ఈ సహజకవి విగ్రహాన్ని ఆలయంలో దర్శించవచ్చు. ప్రతి యేటా శ్రీరామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. ప్రశాంత వాతావరణానికి నెలవైన ఈ ఆలయంలో పర్యాటక శాఖ వారు ఏర్పాటు చేసిన విద్యుద్దీప వెలుగులు ఎంతో శోభనిస్తున్నాయి.

ఒంటిమిట్ట రామాలయం సందర్శకులను ఆకర్షించే అంశాల్లో ఇమాంబేగ్ బావి ఒకటి. ఇమాంబేగ్ 1640 సంవత్సరంలో కడపను పరిపాలించిన అబ్దుల్ నబీకాన్ ప్రతినిధి. ఒకసారి ఆయన ఈ ఆలయానికి వచ్చిన భక్తులను మీ దేవుడు పిలిస్తే పలుకుతాడా? అని ప్రశ్నించాడు. చిత్తశుద్ధి తో పిలిస్తే ఖచ్చితంగా పలుకుతాడని వారు సమాధానమివ్వగా, ఆయన మూడు సార్లు రాముని పిలిచాడు. అందుకు ప్రతిగా మూడు సార్లు ఓ అని సమాధానం వచ్చింది. ఆయన చాలా ఆశ్చర్యచకితుడయ్యాడు. స్వామి భక్తుడిగా మారిపోయాడు. అక్కడి నీటి అవసరాలకోసం ఒక బావిని తవ్వించడం జరిగింది. ఆయనపేరు మీదుగానే ఈ బావిని ఇమాంబేగ్ బావిగా వ్యవహరించడం జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించికుని, ఎందరో ముస్లింలు కూడా ఈ ఆలయాన్ని దర్శించుకోవడం ఇక్కడి విశేషం. పుట్టపర్తి కి వచ్చే ఎంతో మంది విదేశీయులు కూడా ఈ ఆలయ సందర్శన కోసం ఇక్కడికి విచ్చేస్తుంటారు. ఆలయ శిల్ప సంపద చూసి ముచ్చటపడిపోతుంటారు.[1]

ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ విదియ దాకా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. చతుర్దశి నాడు కళ్యాణం, పౌర్ణమి నాడు రథోత్సవం ఉంటాయి. నవమి నాడు పోతన జయంతి నిర్వహిస్తారు. కవి పండితులను సత్కరిస్తారు. 2002 బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ సమీపంలో మహాకవి పోతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# ప్రాజెక్ట్ వర్క్

# DEPARTEMENT OF TELUGU

## మాతెలుగు తల్లికి మల్లెపూదండ

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మాతల్లి.

గల గలా గోదారి కదలిపోతుంటేను
బిర బిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలె దొరలుతాయి.

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలచిఉండేదాక.

రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి కృష్ణరాయల కీర్తి
మా చెవులు రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే మేము ఆడతాము నీ పాటలే మేము పాడతాము

జైతెలుగు తల్లి జైతెలుగు తల్లి జైతెలుగు తల్లి జైతెలుగు తల్లి.



## తెలుగు భాషా చరిత్ర - లిపి చరిత్ర

2021- 2022

**చేసిన విద్యార్థులు:-**

1. A. S. యాసిన్, B.A (EM)
2. M. మహేశ్, B.A (EM)
3. G. రమేశ్, B.A (EM)
4. P. వెంకటేశ్వర్లు, B.A (EM)
5. P. వినోద్, B.A (E.M)

**చేయించిన అధ్యాపకురాలు:-**

బి. శివమ్మ

# తెలుగు భాష, లిపి చరిత్ర

సంస్కృతంబులోని చక్కెర పాకంబు,

అరవ భాషలోని అమృతరాశి,

కన్నడంబులోని కస్తూరి వాసన

కలిసిపోయె తేట తెలుగునందు!!

-- మిరియాల రామకృష్ణ

సంస్కృతంలోని తియ్యదనమూ, తమిళంలోని అమృతత్వమూ, కన్నడంలోని సుమధుర పరిమళమూ కలగలిసిన కమ్మనైన భాష తెలుగు. భారతదేశంలోని అతిప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. భారత ప్రభుత్వం తెలుగుతో పాటు సంస్కృతం, తమిళం, కన్నడం భాషలకు 2008లో "ప్రాచీన భాష" హోదానిచ్చి గౌరవించింది.

ఆంధ్రప్రదేశ్ తరవాత తెలుగువాళ్లు ఎక్కువగా యానాం (పుదుచ్చేరి), తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒడిసా, చత్తీస్ గడ్ రాష్ట్రాల్లోనూ కనిపిస్తారు. తెలుగు మాతృభాషగా కలిగున్నవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. తెలుగువాళ్లు ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కనిపిస్తారనడం అతిశయోక్తి కాదు. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎనిమిదన్నర కోట్ల జనాభాతో తెలుగు భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో (హిందీ, బెంగాలీల తరవాత) మూడో స్థానంలోనూ, ప్రపంచవ్యాప్తంగా పదిహేనో స్థానంలోనూ నిలిచింది.

## తెలుగు భాష చరిత్ర

తెలుగు ద్రావిడ భాష. ద్రావిడ భాషావర్గంలో తెలుగుతో పాటు తమిళం, కన్నడం, మలయాళం, గోండీ మొదలైన 85 భాషలుండగా, అత్యధికంగా మాట్లాడుతున్న ద్రావిడభాష తెలుగే. తెలుగు భాష సంస్కృతం నుంచి పుట్టిందనీ, తెలుగుకు మాతృక సంస్కృతమేననీ జనబాహుళ్యంలో బలమైన అపోహ ఉన్నది. కానీ సంస్కృతం, హిందీ, బెంగాలీ మొదలైన ఉత్తర భారతదేశ భాషలు "ఇండో-ఆర్యన్" భాషావర్గానికి చెందినవి కాగా, దక్షిణ భారతదేశ భాషలు ద్రావిడ భాషలనీ భాషాశాస్త్రవేత్తల అభిప్రాయం. తెలుగుతో పాటు ప్రస్తుతం ఉనికిలో ఉన్న ద్రావిడభాషలన్నీ ఒకే మూలద్రావిడ మాతృక నుంచి క్రమంగా విడివడి, వేరువేరుగా స్థిరపడ్డాయని పరిశోధకుల అంచనా.

తెలుగు అనే పదం ఎలా ఏర్పడిందనే విషయంపై మనకు విభిన్న వాదనలు వినిపిస్తాయి. ప్రసిద్ధ శైవక్షేత్రాలైన కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం, కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం క్షేత్రాల మధ్యనున్న ప్రాంతాన్ని "త్రిలింగ" ప్రాంతమని పిలిచేవారనీ, త్రిలింగ పదం నుంచే తెలింగ, తెలుంగు, తెలుగు అనే పదాలు క్రమంగా వచ్చాయని ఒక వాదన ఉన్నది. కాబట్టి తెలుగువారు కృష్ణా, గోదావరి నదుల మధ్యనున్న ప్రాంతంలో నివసించేవారని చెప్పవచ్చు.

తమిళం, గోండీ భాషల్లో తెలు, తెలి అంటే తెలుపు లేదా చక్కదనం, "oగ" అనేది బహువచన సూచకం. ఆవిధంగా చక్కనివారు, తెల్లనివారు అనే అర్థంలో తెలింగ, తెలుంగ అనే పదాలు ఉద్భవించాయని మరో వాదన. తమిళనాడులోనూ, కేరళంలోనూ ఇప్పటికీ తెలుగును "తెలుంగు" అనే పిలవడం మనం గమనించవచ్చు.

భాషాశాస్త్రవేత్తల అంచనా మేరకు తెలుగు భాష కనీసం 2,400 సంవత్సరాల పూర్వం మూలద్రావిడ భాష నుంచి వేరుపడి ప్రత్యేకభాషగా స్థిరపడింది. క్రీ.పూ. మొదటి శకంలో శాతవాహన రాజుల పాలనలో రచించిన "గాధాసప్తశతి" అన్న మహారాష్ట్రీ ప్రాకృత పద్యసంకలనంలో తెలుగు పదాలు మొట్టమొదట కనిపించాయి. తెలుగు పదాలు లిఖితరూపంలో దొరికిన ఆనవాళ్లలో ఇదే ప్రాచీనమైనది. తెలుగులోని స్పష్టమైన మొట్టమొదటి శిలాశాసనం క్రీ.శ. ఏడవ శతాబ్దానికి చెందినది. తెలుగు భాష చరిత్ర క్రీ.శ. పదకొండో శతాబ్దం నుండి గ్రంధస్థం చెయ్యబడింది.

తెలుగు లిపి

తెలుగు లిపి ప్రాచీన బ్రాహ్మీ లిపి నుంచి ఉద్భవించింది. అశోకుని మౌర్య సామ్రాజ్యానికి సామంతరాజులుగా ఉన్న శాతవాహనులు బ్రాహ్మీ లిపిని దక్షిణ భారతదేశానికి తీసుకొచ్చారు. దక్షిణ భారత భాషలన్నీ మూలద్రావిడ భాష నుండి ఉద్భవించినా వాటి లిపులు మాత్రం బ్రాహ్మీ నుంచే పుట్టాయి. మౌర్యుల బ్రాహ్మీలిపిని పోలిన అక్షరాలు గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధస్తూపంలోని శాసనాల్లో లభించాయి. ఈ భట్టిప్రోలు లిపి నుంచే దక్షిణ భారతదేశ లిపులన్నీ పరిణామం చెందాయి. చారిత్రకంగా ఆంధ్ర శాతవాహనులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు తెలుగు, కన్నడ దేశాలను కలిపి పాలించడం వల్ల తెలుగు, కన్నడ భాషల లిపి ఉమ్మడిగా పరిణామం చెందింది. క్రీ.శ. ఐదో శతాబ్దం నాటికి ఈ భట్టిప్రోలు లిపి నుంచి పాత తెలుగు లిపి ఆవిర్భవించిందని పరిశోధకుల అంచనా.

ప్రాచీన తెలుగు లిపిలో ఖ, ఘ, ఛ, ఝ, థ, ఠ మొదలైన మహాప్రాణ అక్షరాలు లేవనీ, ఈ శబ్దాలు ఇండో-ఆర్యన్ భాషల ప్రజలు మాత్రం విరివిగా వాడేవారనీ, ద్రావిడ భాషల ప్రజలు ఈ శబ్దాలను సాధారణ వ్యవహారిక భాషలో అసలు వాడేవారు కాదనీ శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇప్పటికీ మన పల్లెల్లో ఈ మహాప్రాణ అక్షరాలను చాలామంది రోజువారీ పలుకుబడి భాషలో వాడకపోవడం మనం గమనించవచ్చు. నన్నయ కాలంలో సంస్కృత సాహిత్యం విరివిగా తెలుగులోకి అనువాదం అయినప్పుడు, ఈ సంస్కృత మహాప్రాణ శబ్దాలను తెలుగులో రాయడం కోసం ప్రత్యేకంగా తెలుగు లిపిలో అక్షరాలను

రూపొందించారు.

తెలుగు అక్షరాలు (37)

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ, సున్నా

క గ చ జ ట డ ణ త ద న ప ఫ బ మ య ర ల వ శ ష స హ ళ ఱ

సంస్కృత శబ్దాలను తెలుగులో రాయడం కోసం రూపొందించిన అక్షరాలు (19)

ఞ ఙ ఋ ౠ అః (విసర్గ)

ఖ ఘ జ ఛ ఝ ఞ ఠ ఢ థ ధ భ క్ష రుత్వం, రుత్వం దీర్ఘం

తెలుగులోని మాండలికాలు

మండలం అంటే ప్రాంతం. ఒక ప్రాంతంలో ఎక్కువమంది మాట్లాడే భాషని మాండలిక భాష అంటారు. మాండలిక భాషలన్నీ ప్రధానభాషలోని వివిధ వ్యవహారికాలు మాత్రమే, అన్ని మాండలికాలూ కలిపితేనే ప్రధాన భాష అవుతుంది. ప్రతి భాషకీ మాండలిక భేదాలున్నట్టుగానే, తెలుగుకీ ఉన్నాయి.

భౌగోళిక పరిస్థితులను బట్టీ, పాలకుల భాషను బట్టీ, కులమతాలను బట్టీ, వృత్తిని బట్టీ మాండలికాలు ఏర్పడతాయి. ఉదాహరణకి తెలంగాణ తెలుగుపై మొదట తమిళ, కన్నడ భాషల ప్రభావమూ, ఆ తరవాత ఉర్దూ ప్రభావమూ పడటం వల్ల ప్రత్యేకత సంతరించుకుంది. భౌగోళిక, చారిత్రక కారణాల రీత్యా రాయలసీమ తెలుగుపై తమిళ, కన్నడ భాషల ప్రభావం ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉండటం వల్ల అదో భిన్నమైన ప్రత్యేకతను సంతరించుకున్నది. కోస్తాంధ్ర తెలుగుపై సంస్కృతం, ఇంగ్లీషు ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల అదో ప్రత్యేకతను సంతరించుకున్నది.

జిల్లాలను బట్టి కూడా వేరువేరు మాండలికాలు ఉన్నప్పటికీ తెలుగులో ప్రధానమైన మాండలిక భాషలు నాలుగున్నాయి.

1) రాయలసీమ భాష: చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాల భాష

2) తెలంగాణ భాష: తెలంగాణ పది జిల్లాల ప్రాంతపు భాష

3) తీరాంధ్ర/కోస్తాంధ్ర భాష: కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల భాష

4) కళింగాంధ్ర/ఉత్తరాంధ్ర భాష: విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల భాష

తెలుగు సాహిత్యం

నన్నయ పదకొండో శతాబ్దంలో రచించిన మహాభారతం తెలుగులో ఆదికావ్యమనీ, నన్నయ ఆదికవి అనీ చెప్పబడుతున్నది. అంతకు ముందు సాహిత్యం అసలే లేకుండా, ఉన్నట్టుండి ఇంత అద్భుతమైన, పరిపక్వమైన కావ్యం రచించడం అసాధ్యం కాబట్టి, నన్నయకు ముందే మరింత తెలుగు సాహిత్యం ఉండవచ్చని

సాహిత్యకారుల అభిప్రాయం.

పదహారో శతాబ్దంలో విజయనగర శ్రీకృష్ణదేవరాయల పాలనలో తెలుగు వైభవంగా వెలిగింది. ఎంతో సాహిత్యం సంస్కృతం నుంచి తెలుగు, కన్నడ భాషల్లోకి అనువాదం అయ్యింది. ఈకాలంలో వివిధ సాహితీప్రక్రియల్లో వెల్లువలా సృష్టించబడ్డ ఎంతో సాహిత్యం సాహిత్యాభిమానుల, విద్యావంతుల అభిమానాన్ని చూరగొనగలిగినప్పటికీ, సంస్కృతభాష ప్రభావం కారణంగా చాలామటుకు గ్రాంధిక భాషలో ఉండడం వల్ల ప్రజాబాహుళ్యంలో ఎక్కువగా ప్రచారం పొందలేకపోయాయి. పల్లె ప్రజలకు, నిరక్షరాస్యులకు కూడా సులభంగా అర్థం అయ్యే విధంగా వాడుకభాషలో సరళమైన రీతిలో వెలువడ్డ వేమన పద్యాలు, బ్రహ్మంగారి సాహిత్యమూ, అన్నమయ్య, కంచెర్ల గోపన్న రాసిన కీర్తనలు ఇప్పటికీ ప్రజల ఆదరణ చూరగొంటున్నాయి.

ఆధునిక యుగంలో గురజాడ అప్పారావు, వాడుక భాషా ఉద్యమనేత గిడుగు రామ్మూర్తి, శ్రీశ్రీ, చలం, ఆరుద్ర, నండూరి రామ్మోహనరావు ఇంకా ఎందరో మహానుభావులు వివిధ సాహితీ ప్రక్రియల ద్వారా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు.

TELUGU LANGUAGE HISTORY

# తెలుగు భాష, లిపి చరిత్ర

సంస్కృతంబులోని చక్కెర పాకంబు,
అరవ భాషలోని అమృతరాశి,
కన్నడంబులోని కస్తూరి వాసన
కలిసిపోయె తేట తెలుగునందు!!
-- మిరియాల రామకృష్ణ

సంస్కృతంలోని తియ్యదనమూ, తమిళంలోని అమృతత్వమూ, కన్నడంలోని సుమధుర పరిమళమూ కలగలసిన కమ్మనైన భాష తెలుగు. భారతదేశంలోని అతిప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. భారత ప్రభుత్వం తెలుగుతో పాటు సంస్కృతం, తమిళం, కన్నడం భాషలకు 2008లో "ప్రాచీన భాష" హోదానిచ్చి గౌరవించింది.

ఆంధ్రప్రదేశ్ తరవాత తెలుగువాళ్లు ఎక్కువగా యానాం (పుదుచ్చేరి), తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ కనిపిస్తారు. తెలుగు మాతృభాషగా కలిగున్నవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. తెలుగువాళ్లు ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కనిపిస్తారనడం అతిశయోక్తి కాదు. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎనిమిదిన్నర కోట్ల జనాభాతో తెలుగు భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో (హిందీ, బెంగాలీల తరవాత) మూడో స్థానంలోనూ, ప్రపంచవ్యాప్తంగా పదిహేనో స్థానంలోనూ నిలిచింది.

తెలుగు భాష చరిత్ర

తెలుగు ద్రావిడ భాష. ద్రావిడ భాషావర్గంలో తెలుగుతో పాటు తమిళం, కన్నడం, మలయాళం, గోండి మొదలైన 80 భాషలుండగా, అత్యధికంగా మాట్లాడుతున్న ద్రావిడభాష తెలుగే. తెలుగు భాష సంస్కృతం నుంచి పుట్టిందనీ, తెలుగుకు మాతృక సంస్కృతమనీ జనబాహుళ్యంలో బలమైన అపోహ ఉన్నది. కాని సంస్కృతం, హిందీ, బెంగాలీ మొదలైన ఉత్తర భారతదేశ భాషలు "ఇండో-ఆర్యన్" భాషావర్గానికి చెందినవి కాగా, దక్షిణ భారతదేశ భాషలు ద్రావిడ భాషలనీ భాషాశాస్త్రవేత్తల అభిప్రాయం. తెలుగుతో పాటు ప్రస్తుతం ఉనికిలో ఉన్న ద్రావిడ భాషలన్నీ ఒక మూలద్రావిడ మాతృక నుంచి క్రమంగా విడివడి, వేరువేరుగా స్థిరపడ్డాయని పరిశోధకుల అంచనా.

# తెలుగు ప్రాజెక్ట్ వర్క్

**అంశం:-** మహా భారతంలో భీష్ముడు

**చేయించిన అధ్యాపకురాలు:-** బి. శివమ్మ

**చేసిన విద్యార్థులు:-**

1. G. జ్యోత్స్నవి, B.com (CA)
2. K. శివమణి, B.com (CA)
3. M. మీనా, B.com (CA)
4. R. దేవనాథ, B.com (CA)
5. V. ప్రసన్నవతి, B.com (CA)

2022-2023

**ఉపోద్ఘాతము:-** భారత జాతికి, భారతీయ సంస్కృతికి ప్రాణ ప్రదమైన మహాగ్రంథములు మూడు. <u>అవి</u>:-

1. శ్రీమద్రామాయణం
2. మహాభారతం
3. మహాభాగవతం

వీటిలో శ్రీమద్రామాయణం వాల్మీకి మహర్షి రచించగా, మహాభారత, భాగవతములను వ్యాసమహర్షి రచించాడు. సంస్కృత భాషలో రచించబడిన పై మూడు కావ్యాలూ భారతీయ భాషలన్నింటిలోకీ అనువదించబడినవి. సంస్కృత భాషలో "రామాయణం" ఆదికావ్యం కాగా, మన తెలుగు భాషలో "మహాభారతం" ఆదికావ్యమయింది. మహాభారతం తెలుగులోనికి ముగ్గురు కవులచే అనువదించబడింది. మహాభారత భాగాలను 'పర్వాలు' అంటారు. దీనిలో 18 పర్వాలు కలవు. 11వ శతాబ్దంలో "ఆదికవి"గా ప్రసిద్ధి చెందిన నన్నయ 2½ పర్వాన్ని అనువదించి పరమపదించాడు. తరువాత 13వ శతాబ్దానికి చెందిన తిక్కన నన్నయ వదిలిన అర పర్వాన్ని వదిలి 4వ పర్వం మొదలు కొని 18 పర్వం వరకు మొత్తం 15 పర్వాలను అనువదించాడు. అనంతరం 14వ శతాబ్దానికి చెందిన ఎర్రన మిగిలిన అర పర్వాన్ని అనువాదం చేయటంతో భారతానువాదం పూర్తి అయినది. భారత కవులు ఎన్నో ధర్మాలను, ధర్మ సూక్ష్మాంశాలను మనోహరంగా వర్ణించారు. పురుషార్థాలను ఆవిష్కరించారు. తెలుగువారి

ఆచార సంప్రదాయాలను, మానవ మనస్తత్వాలను తెలిపారు.
మానవ జీవితానికి అవసరమైన అనేక నియమాలను ఎంతో
రమణీయంగా వర్ణించారు. మహాభారతంలో మానవులకు
ప్రతీకలుగా నిలిచే పాత్రలు ఎన్నో కలవు. వాటిలో చెప్పు
-కోదగినది భీష్ముని పాత్ర. ఇచ్చిన మాటకు కట్టుబడి
ఉండాలనే నియమమునకి ప్రతీకగా మహాభారతంలో భీష్ముని
పాత్ర కనిపిస్తుంది.

భీష్ముడు - పూర్వజన్మ :- ఆపుడు, ధ్రువుడు, సోముడు,
ధరుడు, అనిలుడు, అనలుడు, ప్రత్యూషుడు. ప్రభాసుడు
అను వారు అష్టవసువులు. ఒక నాడు వారందరు తమ తమ
భార్యలతో కలసి విహారార్థం వశిష్ఠుని ఆశ్రమానికి వెళ్లారు.
అక్కడ వశిష్ఠుని హోమధేనువైన నందినిని చూచి దాని
మంచి గుణాలకు ఆశ్చర్యం చెందిరి. వారిలో అష్టమ వసువగు
ప్రభాసుని భార్య ఆ ధేనువుని కొనిపోయి తన చెలికత్తెయగు
జితవతికి ఇవ్వాలని కోరెను. ప్రభాసుడును ఇతర వసువులును
కలసి దానిని తస్కరించి తీసుకు వెళ్లారు. వశిష్ఠుడు తన
ధేనువుకై వనమంతా వెదికి కనిపించకపోవడంతో యోగదృష్టి
వలన దానిని వసువులు అపహరించారని తెలుసుకొనెను. వారిని
మర్త్యలోకమున పుట్టుమని శపించెను. వశిష్ఠుని శాపానికి
భయమొందిన వసువులు చిరకాలము మానవలోకంలో ఉండలే-
మని వశిష్ఠుని వేడుకొనిరి. వశిష్ఠుడు వారు కోరినట్లే అల్పకాలము
-ని అనుగ్రహించాడు. కాని ప్రభాసుడు మాత్రం పెద్ద నేరం చేశాడు

కాబట్టి. అతడు భూలోకంలో చాలాకాలం జీవిస్తాడని, సంతానం లేని వాడవుతాడని వశిష్ఠుడు చెప్పాడు. అనంతరం అష్టవసువులు గంగ శంతనులకు ఒకరి తర్వాత ఒకరు పుట్టి, గంగ నీటిలో పడి వేయుటంతో దేవలోకానికి చేరుకున్నారు. ఇలా ఏడుగురి అనంతరం ఎనిమిదవ వసువైన ప్రభాసుడు జన్మించాడు. ఇతడే "భీష్ముడు" గా ప్రసిద్ధి చెందెను.

భీష్ముడు :- గంగా శంతనుల అష్టమ పుత్రుడు. వశిష్ఠుని దగ్గర సకల వేదములను, శాస్త్రములను చదివి, అస్త్రవిద్య యందు పరశురాముడంత దక్షుడయ్యెను. శంతనుడితనికి యువరాజుగా పట్టాభిషేకము చేసెను. అనంతరం శంతనుడొకనాడు దాశరాజు పుత్రి అయిన సత్యవతిని చూచి మోహించి చింతాక్రాంతుడైయుండెను. భీష్ముడు తండ్రి చింతకు కారణం తెలుసుకుని దాశరాజు వద్దకు పోయి సత్యవతిని తన తండ్రికిమ్మని అడిగెను. ఆమెకు జన్మించు పుత్రులు సింహాసనాన్ని అధిష్టించుటకు అర్హులు కారని దాశరాజు శంకించుచుండగ ఆమె పుత్రులే రాజ్యము పాలిస్తారని భీష్ముడు శపథము చేసెను. అయినా దాశరాజు భయం పోలేదు. ఇతడు రాకపోయినా ఇతని సంతానము ఏమి చేయుదురోయని సందేహించెను. భీష్ముడు తాను బ్రహ్మచర్యాన్ని పాటిస్తానని ప్రతిన చేసెను. దేవర్షి గణంబులు మెచ్చుకొని పుష్పవర్షంబులు కురిపించిరి. దాశరాజు సంతోషించి సత్యవతిని శంతనునకు ఇవ్వడానికి అంగీకరించెను. భీష్ముడు ఆమెను తన తండ్రికి అప్పగించెను. తండ్రి మెచ్చుకొని పుత్రునకు స్వచ్ఛందమరణము వరముగా ఇచ్చెను. శంతనునకు, సత్యవతికి ఇద్దరు కుమారులు జన్మించిరి. వారు చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు.

వీరి చిన్న తనములోనే తండ్రి మరణించెను. భీష్ముడు చిత్రాంగదుని రాజుగ చేసెను. కానీ అతనిని గంధర్వుడు సంహరించెను. అనంతరం విచిత్ర వీర్యుని రాజుగా చేసి తాను రాజకీయ వ్యవహారధురంధరుడై ప్రజాపాలనము చేయుచుండెను. విచిత్ర వీర్యునికి వివాహం చేయ ప్రయత్నించుచుండగా కాశీరాజు తన కుమార్తెల స్వయంవరం ప్రకటించెనని విని అచటకు వెళ్లెను. స్వయంవరానికి వచ్చిన రాజులందరిని ఓడించి తనను వెన్నంటి వచ్చిన సాల్వునిపై శరవర్షము కురిపించి వానిని కూలద్రోసెను. కాశీరాజు ముగ్గురు కూతురులను తీసుకొని తన నగరానికి చేరెను. ఆ ముగ్గురిలో పెద్దది అయిన అంబ తాను ఇదివరకే సాల్వుని వరించి ఉన్నానని తెల్పెను. దాంతో భీష్ముడు ఆమెను విడిచి అంబిక, అంబాలికలను విచిత్రవీర్యునికిచ్చి వైభవంగా వివాహం చేసెను.

అంబ సాల్వుని వద్దకు తిరిగి వెళ్లెను. కానీ సాల్వుడు భీష్మునిచే తీసుకువెళ్లబడిందనే కారణంతో ఆమెను నిరాకరించెను. ఆమె తపస్సు చేసుకొనుటకు అడవిలో తిరుగుచుండెను. పరశురాముడు ఆమెను చూచి జరిగింది తెలుసుకుని భీష్ముని వద్దకు తీసుకుని వచ్చి ఆమెను స్వీకరించమని చెప్పెను. మరొకనిచే వరింపబడిన దానిని స్వీకరించనని నిరాకరించెను. పరశురాముడు భీష్మునిచే యుద్ధము చేయ ప్రారంభించెను. ఎన్ని రోజులు యుద్ధం చేసినా ఇరువురిలో ఎవ్వరును ఓడలేదు. చివరికి భీష్ముడు సగమోడెను. అతడు వసువులను ప్రార్థింప వారు కలలో కనపడి మోహనాస్త్రం ఇచ్చిరి. మరునాటి యుద్ధంలో భీష్ముడు దానిని ప్రయోగించుచుండగా నారదుడు వచ్చి గురువుపట్ల ఇలా ప్రవర్తించుట మంచిది కాదని ఆ అస్త్రం ప్రయోగం మానుమని చెప్పెను. దేవతలు, మునులు, గంగాదేవియు

కలుగజేసుకొనిరి. చివరికి జమదగ్ని మహర్షి కోపాన్ని విడువుమని పరశురాం-
మునికి చెప్పెను. నారాయణుని సఖుడైన నరుడు వేరొక జన్మమున వీనిని
జయింప వలసి ఉన్నది. కావున ఇతరులకు సాధనం కాదని చెప్పి, ఇరువురిని
శాంతపరిచిరి. భీష్ముని పరశురాముని కడకు తీసుకొని వెళ్ళిరి. ఇతడు
సాష్టాంగదండప్రమాణంబు చేయగా నతడు లేవనెత్తి యాదిలనికి దీసికొని
ఆశీర్వాదము చేసెను. అనంతరం మునులతో కలిసి మహేంద్ర శైలమునకు
పోయెను.

విచిత్ర వీర్యుడు సంతానము లేకయే చనిపోయెను. కురు
వంశం ఇక అంతరించునని సత్యవతి విచారించి భీష్ముని సంతానము
పొందుమని కోరెను. కాని భీష్ముడు తాను చేసిన శపథానికి వ్యతిరేకం
-గా చేయనని చెప్పెను. పూర్వం వ్యాసుడు తనకు ఇచ్చిన వరాన్ని
గుర్తుచేసుకొని సత్యవతి వ్యాసుని ప్రార్థించింది. అనంతరం అంబిక,
అంబాలికల యందు వ్యాసుని వలన ధృతరాష్ట్ర పాండు రాజులు జన్మిం-
చిరి. భీష్ముడు ధృతరాష్ట్రుని రాజును చేసి తాను విదుర సహాయ
మున రాజ్యరక్షణ చేయుచుండెను. ఈ పుత్రులకు భీష్ముడు వివా
హం చేయాలని అనుకొనెను. కురువంశమునకు సంతానహీన భయం
లేకుండా చేయదలచి, గాంధారి శత పుత్రులను బడయునట్లు వరము
పొందినదని వినుటచే ఆమె తండ్రికి వర్తమానము పంపెను. అతడు
గాంధారిని, ఆమె తోబుట్టువులను ధృతరాష్ట్రునకు ఇచ్చి వివాహము
చేసెను. పాండురాజు కుంతి, మాద్రిలను వివాహం చేసుకొనెను.
పాండురాజు మరణించిన పిమ్మట అతని కుమారులకు ధృతరాష్ట్రుని కుమా
-రులకు సమానంగా విద్యలను నేర్పించెను. ఆటలయందు ధృతరాష్ట్ర
పాండుసుతుల వైరముతో పాటు బలాబలాలు తేటతెల్లమగుచుండెను. అర్జునునితో
పోరుటకు దుర్యోధనుడు కర్ణుని చేరదీసి అంగరాజ్యమును ఇచ్చెను.
పాండు సుతులకు అపకారము చేయదలచి ధృతరాష్ట్రుడు, దుర్యోధను
డును వారిని వారణావతికి పంపిరి. పాండవుల పట్ల కౌరవులు వెంటనే

స్వార్థంతో కూడిన పనులను చేస్తూ ఉన్న భీష్ముడెందుకో ఊరకుండెను. పాండు పుత్రులు ద్రౌపదిని వివాహం చేసుకొని ద్రుపదుని నగరమున సుఖంబుగ నున్నారని ధృతరాష్ట్రుడు భీష్ముని అడిగెను. ఇప్పుడు వారికి మనం ఏం చేయాలని, నీ ఆలోచన ఏమని భీష్ముని అడుగగా అతడు అత్యంత కోపంతో కౌరవులను నిందించెను. పాండవులు అజేయులని చెప్పెను. ఇతడిట్లు పలుకుటచే ధృతరాష్ట్రుడు ధర్మరాజాదులను రప్పించి వారికి అర్ధరాజ్యమిచ్చెను. ధర్మరాజు ఇంద్రప్రస్థాన్ని నిర్మించుకొని పరిపాలన చేస్తూ ఉన్నను భీష్ముడు హస్తినాపురములోనే ఉండెను.

ధర్మరాజు చేస్తున్న రాజసూయ యాగానికి భీష్ముడు సంతోషంగా వచ్చెను. తన మనుమలు గొప్పవారైనారని ఆనందము పొందెను. రాజసభలో పూజార్హుడైనవాడు ఎవరని ధర్మరాజు భీష్ముని అడిగెను. ఇతడు శ్రీకృష్ణుడని చెప్పెను. శిశుపాలునికి కోపం వచ్చెను. శిశుపాలుడు శ్రీకృష్ణుని, భీష్ముని నిందించెను. అయినా ఇతడు శాంతంగా ఉండెను. ధర్మరాజు చేసిన రాజసూయ యాగం చూసిన దుర్యోధనునకు ఈర్ష్య కలిగెను.

పాండవులను వంచించుటకు దుర్యోధనుడు వారిని జూదము ఆడుటకు పిలిచెను. ధర్మరాజు జూదములో సర్వము ఓడిపోయెను. చివరికి ద్రౌపదిని కూడా పందెంలో ఓడెను. ఆమెను దుర్యోధనుడవమానం చేసెను. మరల ఆడిన జూదంలో దుర్యోధనుడు పాండవులను రాజ్యభ్రష్టులను చేసెను. అరణ్యముల పాలు చేసెను. అప్పుడైనా భీష్ముడు కల్పించుకొని దుర్యోధనాదులను మందలించలేదు. అలాగే

దుర్యోధనుడు చేసిన దాన్ని ఆమోదించనూ లేదు. వారి గృహానికి కూడి వెళ్ళలేదు. పాండవులు అజ్ఞాతవాసము చేయునప్పుడు వారిని గుర్తించు విధమును గూర్చి దుర్యోధనాదులతో పాటు భీష్మాచార్యుడు చర్చించెను. గో గ్రహణమునకై ఇరువురు కూడా వెళ్ళెను. ఉత్తర కుమారుని సారథిగ వచ్చిన బృహన్నలయే అర్జునుడు అని చెప్పెను. పాండవులు అజ్ఞాతవాసం గడువు తప్పలేదని, అది పూర్తి అయినదని చెప్పెను. ఆ పోరులో అర్జునుడే గెలిచెను.

పాండవుల అజ్ఞాతవాసము ముగిసెను. ధృతరాష్ట్రుడు ధర్మరాజు సంధి కోరి రాయబారిని పంపెను. దుర్యోధనుడు మాత్రము ధర్మజుని కడకు సంజయునంపెను. దుర్యోధనుడు చేయు సంధికి ఎంత మాత్రము ఒప్పుకొనలేదు. దుర్యోధనుడు చేయు దురాలోచనలు, దుష్కార్యములందు కర్ణుడు సహాయం చేయుచుండెను. కర్ణుని వల్లనే ఇంతముప్పు వచ్చిందని భీష్ముడు నిందించెను. ఆనాడు సభలో కర్ణుడి ప్రతి మాటను అధిక్షేపించు చుండెను. వాని మాటలకు కోపము వచ్చి కర్ణుడు భీష్ముడు యుద్ధము చేయుచున్నంత కాలం తాను అస్త్రమును చేత పట్టనని శపథము చేసెను. భీష్ముడు ఎన్ని విధముల సంధి చేసుకొనుమని చెప్పినను దుర్యోధనుడు వినలేదు. చివరికి యుద్ధమే సంభవించెను. ఆ యుద్ధమందు భీష్ముడే దుర్యోధనునకు సర్వసేనాధిపతి అయ్యెను. కురుక్షేత్రమున ఇరు పక్షముల వారును వ్యూహములు తీర్చియుండిరి. యుద్ధమింకా ప్రారంభం కాలేదు. ధర్మరాజు ఆ సమయమున పాదచారియై భీష్ముని వద్దకు వచ్చి నమస్కరించెను. ధర్మరాజును [illegible]తో

ఇతనికి ఆనందం కలిగెను. ధర్మరాజుని ఆశీర్వదించి పాండవపక్షమున యుద్ధం చేయాలని కాక ఏదైనా వరము వేడుకొనుమని చెప్పెను. భీష్మునికి పాండవుల యందు ఎంత అనురాగమున్నా యుద్ధం ప్రారంభమైన తరువాత శత్రువులతో పోరునట్లే యుద్ధము చేయుచుండెను. దుర్యోధనుని జయమే కోరి యుద్ధము చేయుచుండెను. అయిననూ దుర్యోధనకు ఇతనిపై నమ్మకము లేక పోయెను. భీష్ముడు ఎన్ని రోజులు యుద్ధం చేసినా అర్జునుడు మరణించక పోవడంతో అతనిని తొలగించి కర్ణుని యుద్ధము చేయనిమ్మని దుర్యోధనుడు చెప్పెను. ఈ మాటలకు భీష్మునికి కష్టముగనే ఉండెను. అయినా అతడు యుద్ధము మానలేదు. పాండవ సేనపై విజృంభించి శత్రుసేనలను చంపుచుండెను. వీనిని జయించుట అసాధ్యమని పాండవులు భయపడిరి. వారు కృష్ణునితో కలిసి ఆలోచించి అందరూ భీష్ముని వద్దకు వెళ్ళిరి. వచ్చిన పని ఏమని భీష్ముడు అడుగగా, వారు విషయమును వివరించిరి. తాను జీవించి ఉన్నంత వరకు పాండవులకు విజయం కలుగదని చెప్పి, తాను ఏ విధంగా మరణించునో ఉపాయము చెప్పెను. ఆ మరునాడు భీష్ముడు చెప్పిన ఉపాయంతో పాండవులు మరల యుద్ధము చేసిరి. శిఖండి చేత అతనితో యుద్ధమును చేయించిరి. శిఖండి చాటున ఉండి అర్జునుడు బాణములు వేయుచుండెను. శిఖండిని చూచుటతో వెంటనే భీష్ముడు అస్త్ర సన్యాసము చేసెను. పది రోజులు యుద్ధము చేసి అర్జునుని బాణములచే గాయపడి భీష్ముడు తూర్పు వైపు తొలగబడియెను. అతని శరీరము భూమిపై పడకుండా బాణములతో పాన్పువలె అర్జునుడు శయ్యను తయారు చేసెను.

భీష్ముని స్థితికి దేవతలు సైతం విచారించిరి. కొందరు హంస రూపమున వచ్చి ఇది దక్షిణాయనమని తెల్పిరి. భీష్మునకు తండ్రి స్వచ్ఛంద మరణము వరముగా ఇచ్చెను. కావున అతడు ఉత్తరాయణము వరకు మరణించక ఉండాలని కోరెను. అట్లు పడియున్న భీష్ముని వద్దకు పాండవులంతా వచ్చి చేరిరి. కర్ణుడు కూడా వచ్చెను. భీష్మునకు శల్య చికిత్స చేస్తామని అడిగిరి వినోదము కావించి అతని సంతోష పెడుతుండిరి. పట్టు తలగడలు తెచ్చి వాడుకొనుటకు ఇచ్చిరి. భీష్ముడు అవి ఏమి వద్దని చెప్పెను. అర్జునుడు బాణము వేయగా భూమి నుండి వచ్చిన నీరుల జలమును మాత్రము త్రాగెను.

అంపశయ్యపై పడుకొని ఉన్న భీష్ముని కౌరవ, పాండవులు సేవించుచునే ఉండిరి. ధర్మరాజుకు గల శంక తీర్చుటకై భీష్ముని వద్దకు శ్రీ కృష్ణుడు తీసుకుని వచ్చి ధర్మములు ఉపదేశింపుమని చెప్పెను. బాణముల వలన బాధ కలుగకుండగను, ఆకలియును దాహమును పుట్టకుండగను, సకల భూతముల వర్తనమును తెలియునట్టి బుద్ధి, దివ్య బోధంబున పెంపు పొందునట్లుగను

శ్రీ కృష్ణుడు వరములు ఇచ్చెను. ధర్మరాజునకి అతడు అనేక నీతులు చెప్పెను. అలా కొన్ని రోజులు గడచిన అనంతరం ఉత్తరాయణము వచ్చెను. భీష్ముడు శరీరమును విడిచి స్వర్గలోకమునకు వెళ్ళెను.